# పాఠము 7: ప్రేమ యొక్క చిత్రణ

## A. అగాపే ప్రేమ యొక్క ప్రాధాన్యత

1. 1. కొరింథులోని క్రైస్తవులకు అగాపే ప్రేమను గూర్చి పౌలు చెప్పిన సాక్ష్యములో మీరు ఏ ప్రధాన భావమును వింటున్నారు? 1 కొరింథీయులకు 13:1-3
2. 2. అటువంటి అద్భుతమైన ప్రేమతో మనము ఎలా నింపబడగలము? రోమీయులకు 5:5, లూకా 11:13
3. 3. భూమి చరిత్ర యొక్క అంత్యదినములను గూర్చి అగాపే ప్రేమ విషయమై యేసు ఏ ప్రవచనము చేసెను? మత్తయి 24:12
4. 4. నేటి లోకములో అగాపే ప్రేమ కొరవడుటను మీరు ఎక్కడ చూస్తున్నారు?
5. 5. దేవుని అగాపే ప్రేమ ప్రత్యక్షమైన సందర్భమును మీరు చూచిన సమయమును పంచుకొనండి.

## B. అగాపే ప్రేమ యొక్క వివరణ

1. 1. 1 కొరింథీయులకు 13:4a, 6b-8a ఈ వచనములలో అగాపే ప్రేమ యొక్క ఏ సానుకూల లక్షణములు ప్రస్తావించబడ్డాయి?
2. 2. అగాపే ప్రేమ యొక్క ఈ సానుకూల లక్షణములలో ఏది మిమ్మల్ని అత్యంత ప్రభావితం చేయుచున్నది?
3. 3. గలతీయులకు 5:22-23లో అగాపే ప్రేమను గూర్చి పౌలు ఇచ్చిన వివరణ, రోమీయులకు 5:5లో కనిపించు సాక్ష్యమును ఏ విధముగా బలపరచుచున్నది?

## C. అగాపే ప్రేమ కానిది

1. 1. 1 కొరింథీయులకు 13:4b-6a అగాపే ప్రేమ చేయనివి కొన్ని ఏమిటి?
2. 2. అపొస్తలుడైన పౌలు అగాపే ప్రేమ యొక్క సానుకూల లక్షణములపైనే కేవలం ఎందుకు దృష్టి పెట్టలేదు?
3. 3. ఈ ప్రతికూల లక్షణములలో నేడు మన లోకములో అత్యంత సాధారణమైనవి ఏవి?
4. 4. మీరు దేవుని అగాపే ప్రేమతో నింపబడుచుండగా, ఈ ప్రతికూల లక్షణములలో ఏది మీ జీవితమునుండి తొలగిపోయెను?

## D. *యేసు జీవితములో ప్రత్యక్షమైన అగాపే ప్రేమ*

1. 1. యేసు జీవితములో దేవుని అగాపే ప్రేమ ప్రత్యక్షమైనదాన్ని మీరు ఎక్కడ చూస్తున్నారు? యోహాను 13:1, మార్కు 10:16, మత్తయి 14:14 మొదలైనవి.
2. 2. తన అగాపే ప్రేమకు ప్రతిస్పందనగా యేసు తన శిష్యులకు ఏ విజ్ఞాపన చేసెను? యోహాను 13:34, 15:9,12
3. 3. దేవుని అగాపే ప్రేమ యొక్క ఈ ప్రత్యక్షతకు అపొస్తలుడైన యోహాను ఏ విధముగా స్పందించెను? 1 యోహాను 3:1,16; 4:12

## E. వీటిలో గొప్పది అగాపే ప్రేమ

1. 1. 1 కొరింథీయులకు 13:13 అగాపే ప్రేమను గూర్చిన తన చర్చను అపొస్తలుడైన పౌలు ఎలా ముగించెను?
2. 2. క్రైస్తవునికి విశ్వాసము ఎంత ప్రాముఖ్యమైనది? హెబ్రీయులకు 11:6, ఎఫెసీయులకు 2:8, 1 యోహాను 5:4 మొదలైనవి.
3. 3. క్రైస్తవునికి నిరీక్షణ ఎంత ప్రాముఖ్యమైనది? 1 థెస్సలొనీకయులకు 4:13, రోమీయులకు 15:13 మొదలైనవి.
4. 4. రక్షించు విశ్వాసము లేదా సహించు నిరీక్షణకంటె కూడా అగాపే ప్రేమ ఎందుకు గొప్పది? కొలొస్సయులకు 3:14, 1 యోహాను 4:12 మొదలైనవి.